జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

గురువారం | 3-10-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 141 పేజీలు: 8 వెల : రూ.7

✳ జిల్లాలో 158 మద్యం షాపులకు నోటిఫికేషన్ ✳ దరఖాస్తుల స్వీకరణకు 12 కేంద్రాలు ✳ ఈనెల 9 వరకూ గడువు ✳ 11న లాటరీ ద్వారా షాపుల కేటాయింపు ✳ రెండేళ్ల కాలపరిమితికే లైసెన్సులు ✳ 12 నుంచి తెరుచుకోనున్న మద్యం షాపులు ✳ సిండికేట్ అవుతున్న వ్యాపారులు ✳ ఎక్కువ షాపులకు దక్కించుకునేలా టీడీపీ నేతల పక్కా ప్లానింగ్ ✳ సొంత మనుషులతో దరఖాస్తులు ✳లాటరీ తర్వాత చూసుకుందామని కొందరికి భరోసా ✳ అమావాస్య ఎఫెక్ట్‌తో రెండు రోజులుగా నమోదు కాని దరఖాస్తులు




## ఇక ప్రైవేట్‌కే..
# మద్యం అమ్మకాలు

**శ్రీకాకుళం క్రైం, అక్టోబరు 2 (వార్త):** రాష్ట్రంలో నూతన మద్యం విధానం అమల్లోకి వచ్చింది. గతంలో మద్యం రిటైల్ వ్యాపారం ప్రైవేటుగా నిర్వహించగా.. వైసీపీ అధికారంలోకి వచ్చాక దాన్ని మార్చేసి ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రభుత్వమే మద్యం విక్రయాలను చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ విధానాన్ని మార్చేసింది. మద్యం రిటైల్ వ్యాపారం తిరిగి ప్రైవేటుగా నిర్వహించేందుకు రంగం సిద్ధం చేసింది. దీన్ని మంగళవారం నుంచే అమల్లోకి తీసుకొచ్చింది. దరఖాస్తుల ఆహ్వానం, టెండర్ల ప్రక్రియ నిర్వహించి త్వరితగతిన దుకాణాల్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు షెడ్యూలు విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఎక్సైజ్ అధికారులు ప్రభుత్వం నిర్దేశించిన విధి విధానాలను అనుసరించి ప్రణాళిక అమలు చేసేందుకు కసరత్తు ప్రారంభించారు. శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 158 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. మంగళవారం నుంచి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈనెల 9వ తేదీ వరకు స్వీకరించి 11న కలెక్టర్ సమక్షంలో లాటరీ తీసి అభ్యర్థులకు లైసెన్సులు ఖరారు చేస్తారు. లైసెన్సులు దక్కించుకున్న వారు 12వ తేదీ నుంచే దుకాణాలను ప్రారంభించేలా ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. దరఖాస్తుదారు రూ.2 లక్షల డీడీ తీయాలి. ఒక వ్యక్తి ఎన్ని దరఖాస్తులైనా సమర్పించవచ్చు. ఆయా ప్రాంతాల్లోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్లలో కూడా దరఖాస్తులు ఇచ్చే వెసులుబాటు కల్పించారు.

### 12చోట్ల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలు

జిల్లాలో 158 మద్యం దుకాణాలకు సంబంధించి దరఖాస్తు చేసేందుకు 12చోట్ల దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలను ఏర్పాటు చేశారు. శ్రీకాకుళం, ఆమదాలవలస, రణస్థలం, పొందూరు, నరసన్నపేట, కొత్తూరు, పాతపట్నం, టెక్కలి, కోటబొమ్మాళి, పలాస, సోంపేట, ఇచ్ఛాపురంలో ఈ కేంద్రాలు ఉన్నాయి. ఈనెల 9వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకూ దరఖాస్తులు స్వీకరించనున్నారు. 11న ఉదయం 8 గంటల నుంచి శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల రోడ్డులో ఉన్న అంబేడ్కర్ ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో లాటరీ తీయనున్నారు. దసరా రోజు నుంచి ప్రైవేట్ మద్యం షాపుల ద్వారా అమ్మకాలు జరగనున్నాయి.

### సిండికేట్ అవుతూ..

గతంలో మద్యం దుకాణాలు నిర్వహించిన వ్యాపారులు, ఆశావహులు దుకాణాలు దక్కించుకునేందుకు ముందుకు వస్తున్నారు. గతంలో ఏళ్ల తరబడి మద్యం దుకాణాలు నిర్వహిస్తూ, ఆయా దుకాణాల్లో పని చేస్తూ ఉపాధి పొందిన వారంతా వైసీపీ పాలనలో రోడ్డున పడ్డారు. ప్రభుత్వమే మద్యం దుకాణాలు నిర్వహించడంతో వారంతా సైలెంట్ అయ్యారు. కూటమి ప్రభుత్వం నూతన విధానంతో వారికి ప్రాణం లేచి వచ్చినట్లైంది. ఎమ్మెల్యేల అనుచరులు ఈసారి జిల్లాలోని అన్ని షాపులకు దరఖాస్తు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. లాటరీ ఎవరికి వస్తుందో చూపి అప్పుడు అడుగులు వేద్దామన్న ధీమాను ప్రదర్శిస్తున్నారు. షాపు దక్కించుకున్న వారికి తృణమో ఫణమో ఇచ్చి షాపును నడిపించుకుందామని, ఆందోళన చెందవద్దని అనుచరులకు ఎమ్మెల్యేలు బుజ్జగింపులు చేస్తున్నట్టు సమాచారం. ఒడిశాకు చెందిన కొందరు వ్యాపారులు జిల్లాకు చెందిన వారి బంధుగణంతో మద్యం దుకాణాల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ముందుకువస్తున్నారు. పెట్టుబడి మేం పెడతామని.. మీరు దరఖాస్తు చేస్తే చాలని కోరుతున్నారు.

### అమావాస్య ఎఫెక్ట్

జిల్లాలో ప్రభుత్వ మద్యం దుకాణాల అనుమతుల దరఖాస్తు ప్రక్రియ ఇంకా పుంజుకోలేదు. మంగళవారం నుంచే దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, హైబ్రీడ్ విధానంలో దరఖాస్తు చేసుకునే సౌకర్యం కల్పించింది. అమావాస్య ఎఫెక్ట్‌తో బుధవారం వరకూ ఎవరూ కూడా దరఖాస్తు చేసుకోలేదు. మద్యం దుకాణ అనుమతికి దరఖాస్తు రుసుము రూ.2 లక్షలుగా ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తు రుసుము పెద్ద మొత్తం కావడంతో దరఖాస్తుదారులు ఆలోచన చేస్తున్నారు. ముగ్గురు, నలుగురు కలిసి భాగస్వామ్య ఒప్పందంతో దరఖాస్తు చేసుకునేందుకు కొందరు సిద్ధమవుతున్నారు. మద్యం అమ్మకాలు ఎక్కడ ఎక్కువగా జరుగుతాయో సదరు దుకాణ అనుమతికి దరఖాస్తు చేసుకునే ఆలోచనలో ఉన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ మద్యం దుకాణాల్లో వివరాలు తెలుసుకుంటున్నారు. రోజువారీ వ్యాపారం, లాభాలు అంచనా వేసుకుంటున్నారు. ముఖ్య కూడళ్లలోని దుకాణాల్లో అమ్మకాలు నిత్యం రూ.లక్షల్లో ఉండటంతో వాటిపైనే అధిక శాతం మంది దృష్టి సారిస్తున్నారు.


# టాప్ టెన్‌లో.. సిక్కోలు ఉండాలి

✳ స్వచ్ఛ శ్రీకాకుళం అందరి బాధ్యత కావాలి ✳ సఫాయి మిత్రలకు రుణపడి ఉంటాం ✳ డచ్ బిల్డింగ్‌ను అభివృద్ధి చేస్తాం ✳ కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ✳ పారిశుధ్య కార్మికులకు సన్మానం

**శ్రీకాకుళం, అక్టోబర్ 2 (వార్త):** పారిశుద్ధ్య నిర్వహణలో శ్రీకాకుళం నగరం దేశంలోనే టాప్ టెన్ జాబితాలో చోటు సంపాదించాలని, స్వచ్ఛ శ్రీకాకుళం నిర్మాణం అందరి బాధ్యత కావాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. గాంధీ జయంతిని పురష్కరించుకొని స్వచ్ఛతా హి సేవ ముగింపు కార్యక్రమంలో భాగంగా శ్రీకాకుళం నగరంలోని డచ్ బంగ్లా వద్ద ఏర్పాటు చేసిన అవార్డుల ప్రధాన కార్యక్రమంలో ఆయన

... మిగతా 4లో





4లో

భానుడి
## కిరణ స్పర్శ

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## కంబకాయలో అధ్వానంగా రహదారి

నరసన్నపేట, అక్టోబర్ 2(వార్త): నరసన్నపేట మండలంలోని కంబకాయ గ్రామంలో రోడ్లు పారిశుధ్య లేమితో దర్శనమిస్తున్నాయి. ఈ రోడ్లపై నడిస్తే ప్రమాదాలు, అనారోగ్యాల బారిన పడతామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. రోడ్లను శుభ్ర పరిచి, పునర్నిర్మించాలని సంబంధిత అధికారులకు పలుమార్లు విన్నవించుకున్నా ఫలితం లేదని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.



# ఉచిత ఇసుక హామీ అమలు చేయాలి




సోంపేట, అక్టోబర్ 2(వార్త): ఉచిత ఇసుక హామీని ప్రభుత్వం తక్షణం అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కె.మోహనరావు డిమాండ్ చేశారు. బుధవారం సోంపేటలో జరిగిన పార్టీ విస్తృత సమావేశంలో వారు మాట్లాడారు. ఉచితంగా ఇసుక ఇవ్వాలని కోరుతూ ఈ నెల 4వ తేదీన ఆందోళన చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందరికీ ఉచితంగా ఇసుక లభించేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని, అందరికీ అందుబాటులోకి తేవాలని, అవినీతిని అరికట్టి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి చూపాలని, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. భవన నిర్మాణాలు చేసుకునే వారిపై అధిక భారం లేకుండా చూడాలని కోరారు. గత ప్రభుత్వ కాలంలో ఇసుక లభించకపోవడం, రేట్లు పెరిగిపోవడం, విచ్చలవిడి అవినీతితో ప్రజల్లో తీవ్ర అసంతప్తి ఏర్పడిందన్నారు. అనేక కారణాలతో పాటు ఇసుక సమస్యపై అగ్రహంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించారని, ఉచితంగా ఇసుక ఇస్తామని హామీ ఇచ్చి తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిందని తెలిపారు. వందరోజుల పాలనలో ఇసుక విషయంలో గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి తేడా లేకుండా పోయిందని పేర్కొన్నారు. అనేకచోట్ల ఇసుక లభించడం లేదని, రవాణా ఛార్జీలు, ఇతర పేర్లు చెప్పి ఇసుక రేట్లు తగ్గించలేదని తెలిపారు. కొన్నిచోట్ల మరింత పెరిగాయని, ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోందని, ప్రజాప్రతినిధులు, అధికార పార్టీ నేతలు పలుచోట్ల ఇసుకపై పెత్తనం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి పదేపదే బహిరంగంగా హెచ్చరిస్తున్నా పరిస్థితిలో మార్పు రాలేదని తెలిపారు. ఇసుక కొరత, అధిక రేట్ల వల్ల భవన నిర్మాణరంగం ఇబ్బందులు ఎదుర్కొంటోందని, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కొరవడుతోందని, ఇళ్ల నిర్మాణాలు చేసుకునే చిన్న, మధ్యతరగతి వర్గాలపై భారం పడుతుందన్నారు.

ఇసుక ఆన్‌లైన్ విధానం ప్రవేశపెడుతున్నామని ప్రకటించినా ప్రభుత్వ ప్రకట నలకు, హామీలకు, ఆచరణకు పొంతన లేదని, ధరల్లో తీవ్ర వ్యత్యాసం కనబడుతోందని తెలిపారు. జుత్తు సింహాచలం అధ్యక్షతన జరిగిన సమావేశంలో మండల కన్వీనర్ సంగారి లక్ష్మీనారాయణ, కర్రి సింహాచలం, టి.పాపారావు, చిన్నబాబు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బీజేపీ సేవా కార్యక్రమాలు

మందస, అక్టోబర్ 2(వార్త): భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు బుధవారంతో పూర్తయ్యాయి. సెప్టెంబరు 17న ప్రధానమంత్రి పుట్టినరోజు సందర్భంగా ప్రారంభించిన పలు కార్యక్రమాలను గాంధీ జయంతితో పూర్తి చేసినట్టు బీజేపీ జిల్లా కార్యదర్శి, కార్యక్రమాల కన్వీనర్ సలాన రాఘవరావు తెలిపారు. 15రోజుల పాటు స్వచ్ఛత, సేవా, ఖాదీ విక్రయాలు, సభ్యత్వ నమోదు తదితర కార్యక్రమాలు చేశామన్నారు. బుధవారం వారు మందసలోని ప్రభుత్వాసుపత్రి ఆవరణను శుభ్ర పరిచారు. పిచ్చిమొక్కలు తొలగించి, వాటిని దహనం చేశారు. అనంతరం ఖాదీ వస్త్రాలను విక్రయించారు. బీజేపీ పలాస అసెంబ్లీ కోకన్వీనర్ రౌతు చిరంజీవరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఇప్పిలి వెంకటరావు, మండల అధ్యక్షుడు పొందర దుదిష్టిపాత్రో, ప్రధాన కార్యదర్శి దేవా



నంద పట్నాయిక్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు రట్టి లక్ష్మణరావు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు డొక్కరి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో తిరుమలరావు సేవలు మరువలేనివి



మందస, అక్టోబర్ 2(వార్త): మందస మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా వాయలపల్లి తిరుమలరావు అందించిన సేవలు మరువలేనివని పలువురు అధికారులు, వక్తలు కొనియాడారు. మందస ఎంపీడీవోగా పని చేసిన తిరుమలరావు కంచిలి మండలానికి, పంచాయతీరాజ్ విస్తరణాధికారిగా పని చేసిన అరసాడ రఘుపతిరావు విజయనగరం జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం వారిని ఘనంగా సన్మానించారు. ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన పరిపాలనాధికారి బూరగాన రుష్యేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తిరుమలరావు నిరంతర శ్రామికుడని, మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంలో ఎల్లప్పుడూ ముందుండేవారన్నారు. పథకాల్లో అమలులో ఆయన చేసిన కృషి అమోఘమన్నారు. నిబద్ధత, అంకితభావంతో పని చేసి.. జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందారన్నారు. ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి తిరుమలరావును ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ జి.ప్రసన్నకుమార్, పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, మందస ఈవో బమ్మిడి నవీన్ కుమార్, ఉపాధి హామీ పథకం ఏపీవో బీవీ హరికృష్ణ, జూనియర్ అసిస్టెంట్ హనుమంతు సురేష్‌కుమార్, టైపిస్ట్ ఎస్.ధనలక్ష్మి, బైపల్లి మోహనరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మజ్జి సోమేశ్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సత్యవరం విద్యార్థులు



నరసన్నపేట, అక్టోబర్ 2(వార్త): నరసన్నపేట మండలం సత్యవరం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మంగళవారం జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో డి.లక్ష్మణ్ సిల్వర్ మెడల్ (రన్నింగ్), బి.హారిక గోల్డ్ మెడల్ (రన్నింగ్), సిల్వర్ మెడల్ (లాంగ్ జంప్) సాధించారు. వీరు రాష్ట్ర పోటీలకు ఎంపిక కావడంపై సత్యవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## 'సారవకోట'లో ప్లాస్టిక్ నిషేధం




సారవకోట, అక్టోబర్ 2(వార్త): సారవకోట సచివాలయంలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలుష్య రహితమైన గుడ్డ సంచులను ప్రతి ఒక్కరు వినియోగించాలని, పాలథిన్ కవర్ల వినియోగం, ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిషేధించాలన్నారు. మండలంలో అన్ని గ్రామ పంచాయతీలు ఈ తీర్మానాన్ని ఆమోదించాలని సూచించారు.

## సబ్ రిజిస్ట్రార్‌గా బసవేశ్వరరావు



నరసన్నపేట, అక్టోబర్ 2(వార్త): నరసన్నపేట సబ్ రిజిస్ట్రార్‌గా బసవేశ్వరరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బదిలీల్లో భాగంగా ఈయన అనకాపల్లి నుంచి నరసన్నపేటకు వచ్చారు. ఈ సందర్భంగా బసవేశ్వరరావు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ శాఖ పరిధిలో ప్రభుత్వానికి ఆదాయాన్ని పెంచేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ఉద్యోగుల, ప్రజాప్రతినిధుల సహకారాలతో బాధ్యతాయుతంగా పనిచేస్తామని తెలిపారు.

## కంబకాయలో స్వచ్ఛతా హీ సేవా

నరసన్నపేట, అక్టోబర్ 2(వార్త):నరసన్నపేట మండలం కంబకాయ గ్రామంలో బుధవారం ఉదయం పాగోటి అప్పలనాయుడు (రిటైర్డ్ టీచర్) ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం జరిగింది. కంబకాయ రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను, మురికిని తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో పర్యావరణాన్ని మనం రక్షించుకోవాలన్నారు. ఇది మనందరం బాధ్యత అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ యువకులు పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## గంజాయితో వ్యక్తి అరెస్టు

పాతపట్నం, అక్టోబర్ 2(వార్త): పాతపట్నంలోని అచ్యుతాపురం జంక్షన్ వద్ద మంగళవారం సాయంత్రం పాతపట్నం ఎస్ఐ బి.లావణ్య, పోలీస్ సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పాతపట్నం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి 1170 గ్రాముల గంజాయితో పట్టుబడ్డారు. ఆయనను అరెస్టు చేసి, కేసు నమోదు చేసినట్టు పాతపట్నం సీఐ నల్లి సాయి, ఎస్ఐ బి.లావణ్య తెలిపారు.



## 108లోనే ప్రసవం..పండంటి బిడ్డ జననం



గార, అక్టోబర్ 2(వార్త): రాఘవాపురం గ్రామానికి చెందిన చింతాడ రోజాకు బుధవారం ఆకస్మాత్తుగా పురిటినొప్పులు ఎక్కువ అవడంతో గార మండలం 108 అంబులెన్సుకు ఆశ వర్కర్ రమాదేవి సమాచారం ఇచ్చారు. దీంతో సిబ్బంది ఈఎంటీ హరీష్, పైలట్ నారాయణరావు వెంటనే స్పందించారు. అయితే ఆమెను ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో నొప్పులు ఎక్కువ అవడంతో డెలివరీ వాహనంలోనే పురుడు పోశారు. ఆమెకు పండంటి పాప పుట్టడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. టెక్నీషియన్ హరీష్, పైలట్ నారాయణరావును పలువురు అభినందించారు.

## విద్యార్థికి ఉపాధ్యాయుల ఆర్థిక సాయం



ఇచ్ఛాపురం, అక్టోబర్ 2(వార్త): డొంకూరు గ్రామానికి చెందిన ఆరో తరగతి విద్యార్థి చింతాడ ముకుందరావు వైద్య సాయానికి ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆర్థిక సాయం చేశారు. ఆ విద్యార్థి కబడ్డీ ఆడుతుండగా దురదృష్టశావత్తూ భుజం జారి చెయ్యి తప్పింది. రెక్కాడితే గాని డొక్కాడని ఆ నిరు పేద కుటుంబం వైద్య సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న 2018 తెలుగు సేవా సదన్, పాఠశాల యాజమాన్యం స్పందించి ఆర్థికసాయం చేశారు. రూ.20000లు అందించారు. పాఠశాల హెచ్ఎమ్ సరోజని, ఉపాధ్యాయులు గోవిందరావు, వెంకట్, రమణ, కమలాకర్, శ్రీహరి, వజీర్, పూర్వ విద్యార్థులు. నూకయ్య, కృష్ణారావు, గణపతి, స్వాతి, సువర్ణ, లక్ష్మి. 2018 తెలుగు ఉపాధ్యాయ సేవా సదన్ అధ్యక్షుడు మాల్యాద్రి, ఉపాధ్యక్షుడు సులోచన, సంస్థ సలహా దారుడు ఏసునాథం, ప్రధాన కార్యదర్శి శంకరరెడ్డి సాయమందించినవారిలో ఉన్నారు.

## కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్

ఇచ్ఛాపురం, అక్టోబర్ 2(వార్త):సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు ఇచ్ఛాపురం మెజిస్ట్రేట్ పరేష్కుమార్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం కోర్టు ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ పరేశ్కుమార్ మాట్లాడుతూ కోర్టులోనే కాకుండా ప్రతి ఇంట్లో కూడా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేసి పరిశుభ్రంగా ఉంచాలని, తద్వారా ఆరోగ్యం కాపాడుకోవాలని న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్.రమణయ్య రెడ్డి, న్యాయవాదులు ఆర్.దేవరాజ్ రెడ్డి, డి.కృష్ణమూర్తిరెడ్డి, నాగరాజ్ పాత్రో, పి.ప్రహ్లాదరెడ్డి, ఎ.బైరాగిరెడ్డి, మనోజ్కుమార్ సామంతో, భగవాన్దాస్, మురళి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గాంధీజీ జయంతి సందర్భంగా గాంధీజీ మన దేశానికి చేసిన సేవల్ని తెలియజేస్తూ నివాళులర్పించారు.



# అహింసే గాంధీజీ ఆయుధం

- ఎమ్మెల్యే గొండు శంకర్
- ఒప్పంగిలో గాంధీజీ విగ్రహం ఆవిష్కరణ



గార, అక్టోబర్ 2(వార్త): సత్యాగ్రహమే ఆయు ధంగా అహింసా మార్గంలో పయనించి పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుడు గాంధీజీ అని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. బుధవారం గాంధీజీ జయంతి సందర్భంగా ఒప్పంగిలో గ్రామస్తులు ఏర్పాటుచేసిన గాంధీజీ విగ్రహాన్ని ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ అహింసను మించిన ఆయుధం లేదని గాంధీజీ నమ్మి.. దాన్ని ఆచరణలో చేసి అమలు చేసి శాంతి యుత పంథాలో దేశానికి స్వాతంత్రం తెచ్చారన్నారు. గాంధీజీ సేవలు చిరస్మరణీయం అని, స్వాతంత్ర్య సాధన కోసం గాంధీజీ చేసిన సేవలు భావి తరాలకు తెలియచేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి పాలనలో అందరికీ అన్యాయం

### మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం, అక్టోబర్ 2(వార్త): ప్రజలకు మాయ మాటలు చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చి అడ్డగోలుగా అధికారాన్ని అధికారాన్ని కైవసం చేసుకున్న కూటమి ప్రభుత్వం 100 రోజుల పాలనలోనే పూర్తిగా విఫల మైందని మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తుందన్నారు. అధికారం చేపట్టిన కేవలం 3 నెల ల్లోనే 22 వేల కోట్లు అప్పు చేశారని, ఇప్పటికీ ఆ అప్పు 27,200 కోట్లకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి లేదంటూ విష ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వం తమ 100 రోజుల పాలనలో ప్రజలకు చేసిన మేలు ఏమిటని ప్రశ్నించారు. 100 రోజుల పాలనలో సూపర్ 6 హామీలను పక్కన పెట్టి, హింసకే అధిక ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. మద్యం క్వార్టర్ బాటిల్ రూ.99కే ఇస్తామంటున్న ప్రభుత్వం, నిత్యావసర ధరలను మాత్రం నియంత్రించడం లేదని ఎద్దేవా చేశారు. పేదలు కష్టడి పనిచేసి సంపాదించుకునే డబ్బులు నిత్యావసర సరుకులు కొనుక్కోవడానికే సరి పోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెరుగుతుండడంతో సామాన్య ప్రజలు, రోజువారీ కూలి చేసుకుని బతికే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరల స్టిరీకరణ కోసం జగనన్న ప్రభు త్వం 300 కోట్ల రూపాయలు నిధి ఏర్పాటు చేసి నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో పెట్టిందని గుర్తు చేశారు. గ్రామీణ అభివృద్ధికి ఊతమిస్తూ గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా జాతిపిత మహాత్మాగాంధీ



గారి జయంతి రోజున 2019లో నాటి ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రారంభించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తే.. దానికి పూర్తి భిన్నంగా కూటమి ప్రభుత్వంలో చంద్ర బాబు సర్కార్ ఊరూరా మద్యం దుకాణాలు, వాడ వాడలా బార్లు వెల్లివిరిసేలా చర్యలకు నడుంబిగిస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రజలకు సరికొత్త మద్యం కానుకను అందించిందని దుయ్య బట్టారు.

- జగనన్న ప్రభుత్వ హయాంలో పార్టీలకతీతంగా, నిస్వార్థంగా, పారదర్శకంగా ప్రజల గడప వద్దకే వినూత్న సేవలను అందించిన గ్రామ, వార్డు సచివా లయ వలంటీర్లను కొనసాగిస్తామని చెప్పడమే కాకుండా వారికి పదివేల రూపాయల గౌరవ భృతి ఇస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చి ఆ విష యాన్ని విస్మరించిందన్నారు.
- ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పనిచేస్తున్న 15000 మంది కార్మికుల ఉద్యోగాలను అర్ధాంత రంగా తొలగించడం చాలా దారుణమన్నారు.
- 100 రోజుల పాలన వైఫల్యాలను డైవర్ట్ చేయ డానికి చివరకు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవారి లడ్డుపై అసత్య ఆరోపణలు చేసి ప్రజల మనోభావా లను దెబ్బతీసిన చంద్రబాబు సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో అడ్డంగా బుక్కయ్యాడన్నారు.
- కూటమి ప్రభుత్వంలో కొత్త వైద్య కళాశాలలను అడ్డుకోవడంతో ఏపీ భారీగా వైద్య విద్యార్థులు నష్ట పోయారని గుర్తు చేశారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం దూరం చేయడమే చంద్రబాబు లక్ష్యమన్నారు.
- విద్యుత్ చార్జీలు పెంచబోమంటూ ఎన్నికల ప్రచారంలో ప్రగల్భాలు పలికిన చంద్రబాబు వాటిని పెంచేందుకు రంగం సిద్ధం చేయడం చాలా దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగనన్న ప్రభుత్వంలో గృహ, విద్యుత్ వినియోగదారులపై ఇంధన, విద్యుత్ కొనుగోలు ఖర్చు, సర్దుబాటు చార్జీలపై విరుచుకు పడిన చంద్రబాబు, ఇప్పుడు అదే చార్జీల పేరుతో రూ.8113కోట్ల భారం ప్రజలపై మోపుతున్నార న్నారు.
- కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోవటం లేదని, సంక్షేమ పథకాలు అమలు కావట్లేదని రైతులు, మహిళలు, యువత, ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.
- సూపర్ సిక్స్ పేరుతో హామీలను ఇచ్చి వాటిని విస్మరిస్తూ ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై త్వరలోనే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.

# వెంకన్న ఆలయంలో కూటమి నాయకుల పూజలు


ఇచ్ఛాపురం, అక్టోబర్ 2(వార్త): ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణ కోసం చేపట్టిన 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్ష విరమణ సందర్భంగా కూటమి నాయకులు బుధవారం ఇచ్ఛాపురం డబ్బూరు వీధిలో కొలువై ఉన్న వైభవ వేంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, జనసేన నాయకులు దాసరి రాజు, రాష్ట్ర జాయింట్ సెక్రటరీలు తిప్పన దుర్యోధన రెడ్డి, బైపల్లి ఈశ్వరరావు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి నాగుల హరి బెహరా, మండల అధ్యక్షురాలు నీలవేణి రెడ్డి, మాజీ ఎంపీపీ ఢిల్లీరావు, మాజీ ఏఎంసీ చైర్మన్ సాడి సహదేవ్ రెడ్డి, లీలారాణి, రోకళ్ల భాస్కర్, దాసరి శేఖర్, కలియ గౌడో పాల్గొన్నారు. పూజల అనంతరం డబ్బూరి వీధి నుంచి బస్టాప్ వరకు నగర సంకీర్తన నిర్వహించారు. జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, మహిళలు, జన సైనికులు పాల్గొన్నారు.





## గ్రామ సచివాలయంలో గాంధీ జయంతి

**ఎల్ఎన్‌పేట, అక్టోబరు 2 (వార్త)** లక్ష్మీనర్సుపేట గ్రామ సచివాలయంలో బుధవారం గాంధీ జయంతిని నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గాంధీ జీవిత విశేషాలను వక్తలు వివరించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జయ మోహన్, రెవెన్యూ సెక్రటరీ రామప్పుడు, ప్రధానోపాధ్యాయుడు లయన్.డా.ఎం.కె.మిశ్రో. ఎడ్యూకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయుడు ఉపేంద్ర, సచివాలయం సిబ్బంది ప్రవీణ, వంశీ పాల్గొన్నారు.



## భానుడిపై కిరణ స్పర్శ

**అరసవల్లి, అక్టోబరు 2 (వార్త):** :ఆరోగ్యప్రదాత సూర్యనారాయణ స్వామి మూలవిరాట్టుపై రెండో రోజు బుధవారం కూడా భానుడి లేలేత కిరణాలు పడ్డాయి. ఈ అపురూప దృశ్యాన్ని చూసేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఈ సుందర దృశ్యాన్ని చూసిన వెంటనే భక్తులు ఆదిత్యాయ నామ స్మరణతో క్యూలైన్లు మార్మోగాయి. రెండేళ్ల తర్వాత సూర్యకిరణాల పడ్డాయని ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర శర్మ తెలిపారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఈవో వై.భద్రాజీ చర్యలు చేపట్టారు.

## గిరిజనుల విద్యాభివృద్ధికి పెద్దపీట

*** కేంద్ర, రాష్ట్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు * రూ.2.30 కోట్ల వ్యయంతో కోదూరులో ప్రధానమంత్రి జన్మాన్ వసతి గృహ నిర్మాణం**



**పాతపట్నం, అక్టోబర్ 2(వార్త):** గిరిజనుల విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తొలుత పాతపట్నంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. బుధవారం శ్రీకాకుళం జిల్లా పాతపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల బాలుర వసతి గృహం సమీపంలో ప్రధానమంత్రి జన్మాన్ వసతి గృహం శంకుస్థాపనకు కార్యక్రమానికి విమానయాన శాఖమాత్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ గిరిజనులకు అండగా ఈ కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. పాతపట్నం మండలం కోడూరు గ్రామంలో 6038 ఎస్ఎఫ్‌టిలో రెండు అంతస్థుల్లో 13 గదులు, 16 మరుగుదొడ్లు, భోజనాలు గది, రీడింగ్ రూమ్‌లతో 50 మంది విద్యార్థులకు అన్ని సదుపాయాలతో జన్మాన్ వసతి గృహం నిర్మాణం చేపట్టినున్నట్లు తెలియజేసారు. ఈ భవనం నిర్మాణానం రూ.230.00 లక్షలు వ్యయం చేయనున్నట్లు పేర్కొ న్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లా డుతూ విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుందన్న ఆశయంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకి అధికే అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. కార్యక్రమంలో అతిధులు వసతి గృహ నిర్మాణ ప్రాంతంలో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవింద రావు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, రెవిన్యూ డివిజనల్ అధికారి దొర, జిల్లా విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, సర్వశిక్షా అభియాన్ ఇఇ మూర్తి, మండలం ప్రత్యేక అధికారి పశు సంవర్ధక శాఖ సహాయ కరుణాకరరావు, ఎంపిడిఓ జయంతి ప్రసాద్, తహసీల్దార్ కిరణ్ కుమార్, బీజేపీ పాతపట్నం నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ సలాన శరత్, నాయకులు డాక్టర్ మామిడి సాయి గణేష్, పైల బాబ్జీ, సైలాడ సతీష్, లోతుగెడ్డ తులసీవరప్రసాద్, సలాన మోహన్ రావు, గోకవలస అశోక్ పాల్గొన్నారు.



# టాప్ టెన్‌లో.. సిక్కోలు ఉండాలి

(మొదటిపేజి తరువాయి)

మాట్లాడారు. అంతకుముందు ఆయన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి అరసవల్లి మిల్లు జంక్షన్ నుంచి 80 అడుగుల రోడ్డు మీదుగా కలెక్టరేట్ వద్ద ఉన్న డచ్ భవనం వరకు సైకిల్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ సెప్టెంబరు 17 నుంచి అక్టోబరు 2 వరకు రెండు వారాల పాటు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని జిల్లాలో 912 పంచాయతీలలో చిత్తశుద్ధితో నిర్వహించుకోవడం అభినందనీయమని తెలిపారు. ప్రధాని మోదీ 10 సంవత్సరంలో నుండి భారతదేశాన్ని స్వచ్ఛభారత్ తయారు చేయడం కోసం నడుం బిగించిన మహనీయుడని కొనియాడారు. స్వచ్ఛ శ్రీకాకుళం నిర్మాణం ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని అన్నారు. రెండు వారాల పాటు నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థలు, పలు కంపెనీలు, డ్వాక్రా మహిళలు, కార్పొరేషన్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది నోడల్ అధికారులు భాగస్వామ్యం కావడం గొప్ప విషయమన్నారు. రెండు వారాల పాటు పార్కులు, మైదానాలు, పాఠశాలలను శుభ్రం చేసుకోవడం జరిగిందని వివరించారు. భవిష్యత్‌లో ఇదే మాదిరిగా అందరి సహకారంతో స్వచ్ఛ శ్రీకాకుళం నిర్మాణానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇక నుంచి ప్రతీ రెండు వారాలకోసారి నగరంలోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లోనూ ఒక ప్రాంతాన్ని ఎంపిక చేసి పరిశుభ్రం చేసేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. డచ్ బిల్డింగ్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, దీనిని ఒక ఛాలెంజ్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. ఈ భవనానికి 400 సంవత్సరాల చరిత్ర ఉందని డచ్ బిల్డింగ్‌కు జిల్లా చరిత్రకు ముడిపడి ఉందని వివరించారు. త్వరలోనే భవనం సమీపంలో ఓ పార్కును ఏర్పాటు చేసి చిన్నారులకు ఆటలు ఆడుకునేందుకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఇక్కడ ఫుడ్ కోర్టు కూడా అందుబాటులోకి తెస్తామన్నారు. ప్రతి ఉదయం నగరంలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతున్న సఫాయి మిత్రలకు ప్రతీ ఒక్కరూ రుణపడి ఉంటామని చెప్పారు. నగర పరిధిలోని కాలువలు, రోడ్లు, వీధులు శుభ్రం చేసేందుకు వారి ఆరోగ్యాన్ని సైతం పణంగా పెట్టి మన ఆరోగ్యాన్ని కాపాడుతున్నారని కొనియాడారు. ప్రజాప్రతినిధులను ఎంత గౌరవిస్తున్నామో సఫాయి మిత్రలను కూడా అంతే గౌరవించాలని చెప్పారు. పరిశుభ్రతను పాటిస్తానని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను కేంద్రమంత్రి తిలకించారు. అనంతరం సఫాయి మిత్రలకు, పలు స్వచ్ఛంద సంస్థలకు, విద్యార్థులకు సర్టిఫికేట్లు, మెమొంటోలు అందజేసి అభినందించారు. ఇటీవల విజయవాడలో వరదల సందర్భంగా శ్రీకాకుళం నుంచి వెళ్లి అక్కడ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టిన కార్మికులకు ప్రత్యేకంగా సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 912 గ్రామ పంచాయతీలలో గత 15 రోజులలో స్వచ్ఛత కి భాగిదారీ, సంపూర్ణ స్వచ్ఛతతో సహా, స్వచ్ఛ లక్షిత్ ఏకయీ సఫాయి మిత్ర, సురక్షా శివిర్ లాంటి కార్యక్రమాలను మొత్తం 15289 నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. గాంధీ జయంతి రోజున పారిశుద్ధ్య కార్మికులను సత్కరించుకోవడం గర్వ కారణమని అన్నారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ స్వచ్ఛతా హి కార్యక్రమంలో భాగంగా నగరంలోని 15 రోజుల పాటు అనేక స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహించుకున్నామని తెలిపారు. అలాగే నాగావళి రివర్‌వ్యూ పార్కు అభివృద్ధికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు నిధులు కేటాయించేందుకు అంగీకరించారని, త్వరలోనే దీనిని అభివృద్ధి చేస్తామని వివరించారు. ఈ సందర్భంగా డచ్ భవన ఆవరణలో కేంద్ర మంత్రి మొక్కలు నాటారు. సఫాయి మిత్రలకు అవార్డులు అందజేశారు. పాఠశాల విద్యార్థులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్, జిల్లా ఎస్పి కేవీ మహేశ్వరరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్, కార్పొరేషన్ కమిషనర్ ప్రసాదరావు, డీఎస్పీ సిహెచ్ వివేకానంద, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ బి సుధీర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వంశధార రెండవ దశ పూర్తి చేస్తాం

*** ఎడమ కాలువను ఆధునీకరిస్తాం**
*** కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**
*** సీఎంఆర్ పట్నాయక్ విగ్రహం ఆవిష్కరణ**



**శ్రీకాకుళం, అక్టోబర్ 2(వార్త):** శ్రీకాకుళం జిల్లా జీవనాడి వంశధార ప్రాజెక్టు రెండవ దశను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పూర్తి చేస్తామని, అలాగే ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువను ఆధునికరిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. జిల్లా కేంద్రంలోని వంశధార కార్యాలయ ఆవరణలో వంశధార ప్రాజెక్టు రూపశిల్పి స్వర్గీయ సిఆర్ఎం పట్నాయక్, మోక్షగుండం విశ్వేశ్వరయ్యల విగ్రహాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్వరలోనే నాగావళి వంశధార నదుల అనుసంధానాన్ని కూడా పూర్తి చేస్తామని, తాను పార్లమెంటుగా సభ్యుడుగా పార్లమెంట్లో ఈ అంశాన్ని ప్రస్తావించానని, వీటిని పూర్తిచేసే బాధ్యత తనపై ఉందని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రపంచ బ్యాంక్ నిధులైనా, కేంద్రం నిధులైనా తీసుకొని వస్తామని పేర్కొన్నారు. నేరడి బ్యారేజ్‌కి సంబంధించి ఒడిశాతో ఉన్న అడ్డంకులను తొలగించేందుకు అవసరమైతే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఒడిశా ముఖ్యమంత్రిని కలిసేలా ఏర్పాటు చేసి రెండు రాష్ట్రాల మధ్య ఇబ్బందులు లేకుండా నేరడి బ్యారేజ్‌ని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. సిఆర్ఎం పట్నాయక్ లాంటి మహోన్నత వ్యక్తులను భగవంతుడు ఈ సమయంలో పుట్టించకపోతే శ్రీకాకుళం జిల్లాలో వంశధార ప్రాజెక్టు అనేది మనం ఎప్పుడు చూసిండే వాళ్ళం కాదేమోనన్నారు. ఒకరకంగా శ్రీకాకుళం లాంటి జిల్లా వెనుకబడిందని తరచు మనం చెబుతుంటామని, కానీ దేశంలో, ప్రపంచంలో ఎక్కడైనా వెనుకబడిన ప్రాంతాలలో నీటి కొరత ఉంటుందని, మన రాష్ట్రంలో కూడా రాయలసీమ లాంటి జిల్లాలు, ఎంతో కొంత నీటి కొరతతో ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. మన జిల్లాలో బ్రహ్మాండమైన నాగావళి, వంశధార లాంటి జీవ నదులు ఉన్నాయని అయినప్పటికీ మనం ఇంకా వెనుకబాటుతనం గురించి మాట్లాడుతూనే ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమర్థవంతమైన నీటిపారుదల వల్లనే అభివృద్ధి సాధ్యమని చెప్పారు. సిఆర్ఎం పట్నాయక్ గురించి వారి కుటుంబ సభ్యులు మాట్లాడినప్పుడు ఉద్యోగికి తన జీవితంలో పదవి విరమణ ఉంటుంది కానీ సర్వీస్ నుంచి, మనసు నుంచి ఎప్పుడూ పదవి విరమణ ఉండదని అన్నారు. సిఆర్ఎం పట్నాయక్ లాంటి ఆణిముత్యాలు అడుగడుగునా మన జిల్లాలో చాలామంది ఉన్నారని తెలిపారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే వ్యక్తులు చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోతారన్నారు. మహాత్మా గాంధీ పుట్టిన రోజు నాడే ఇద్దరు గొప్ప వ్యక్తులు విగ్రహాలను ఆవిష్కరించుకోవడం మర్చిపోలేని విషయమన్నారు. ఒడిశాతో ఉన్న అభ్యంతరాలను తొలగించి త్వరలోనే నేరడి బ్యారేజీ నిర్మాణాన్ని మొదలు పెడతామని తెలిపారు. కార్యక్రమంలో శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్, నార్త్ కోస్ట్ సీఈ సుగుణాకరరావు, వంశధార ఎస్ఈ రాంబాబు, ఏపీటిపిసి చైర్మన్ వజ్జ బాబురావు, డిసిసిబి మాజీ చైర్మన్ డోల జగన్, ఒడిశా విశ్రాంత చీఫ్ ఇంజనీర్ సీవీ ప్రసాద్, సిఆర్ఎం పట్నాయక్ కుమారుడు సి.ఈశ్వర్ మోహన్, కల్నల్ పీవీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముని బాటలో నడవాలి: ఎస్పీ

**శ్రీకాకుళం క్రైం, అక్టోబర్ 2 (నేడు న్యూస్):** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాట మనందరికీ ఆదర్శనీయం, స్ఫూర్తిదాయకమని జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ 155 వ జయంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మహాత్మా గాంధీ చిత్రపటానికి జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సత్యం, అహింస సిద్ధాంతాలను ఆయుధాలుగా స్వాతంత్ర ఉద్యమంలో శాంతియుత సమాజం స్థాపనలో కీలక పాత్ర పోషించిన మహనీయుడు మహాత్మా గాంధీజీ అని అన్నారు. గాందీ జయంతి వేడుకల్లో శ్రీకాకుళం పట్టణ డిఎస్పి సిహెచ్ వివేకానంద, ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు డిఎస్పీ శేషాద్రి నాయుడు, సిఐ ఈమైనల్ రాజు,ఆర్ఐ నర్సింగ రావు, ఎస్సైలు ఆర్ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.





జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 'సత్యం, అహింస, శాంతి గాంధీ సిద్ధాంతం'

సారవకోట, అక్టోబరు 02 (వార్త): సారవకోట మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి గాంధీ సిద్ధాంతాలని తెలిపారు. వాటికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని కోరారు.



# ప్రభుత్వ మద్యం షాపుల విధానానికి స్వస్తి..


### నూతన మద్యం పాలసీకి నోటిఫికేషన్ జారీ.. పలాస ఎక్సైజ్ సిఐ మల్లికార్జునరావు



పలాస, అక్టోబర్ 2 (వార్త): ప్రభుత్వం మద్యం షాపులు ఉండవని ఇకనుంచి నూతన మద్యం పాలసీ అమలుకు నోటిఫికేసన్‌ను జారీ చేశామని ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ పలాస సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జునరావు తెలిపారు. ఈ మేరకు కాసేపు లోనే ఎక్సైజ్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పలాస మున్సిపాలిటీ తో పాటు పలాస రూరల్ అలాగే పలాస మండలం లో మధ్య షాపులు కు కోసం టెండర్లను పిలిచామని స్పష్టం చేశారు. నిబంధన ప్రకారం మద్యం షాపులకు ప్రజల ఆహ్వానించమని పేర్కొన్నారు. మద్యం షాపులు నిబంధనల మేరకు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మద్యం అమ్మడానికి అవకాశం ఇచ్చామని వివరించారు. మద్యం దుకాణాలకు లైసెన్సుల జారీకి కసరత్తు ప్రారంభం అయ్యిందన్నారు. నూతన మద్యం పాలసీ అమలుకు దరఖాస్తులు మూడు విధాలుగా సబ్మిట్ చేయవచ్చని తెలిపారు. పూర్తి ఆన్లైన్ విధానంలో డెబిట్, క్రెడిర్ కార్డులతో పాటు నెట్ బ్యాంకింగ్ పేమెంట్ పద్ధతి ద్వారా పూర్తి చేయవచ్చున్నారు. దరఖాస్తు కోసం https://hpfsproject.com ద్వారా వివరాలు నమోదు చేయాలని, సబ్ మిషన్ తదుపరి పేమెంట్ మోడ్ వచ్చినప్పుడు బ్యాంకు కార్డ్స్ ద్వారా పని పూర్తి చేయవచ్చున్నారు. హైబ్రిడ్ విధానంలో వివరాలు నింపిన తరువాత సిఎఫ్ఎంఎస్ ద్వారా ఎస్ బి ఐ నుండి చలానా వినియోగించి దరఖాస్తును సబ్మిట్ చేయాలన్నారు.

మూడో పద్దతిలో డీడీ తీసుకుని నేరుగా రాష్టంలోని ఎక్సైజ్ స్టేషన్ కు వచ్చి అప్లికేషన్ పొందవచ్చని తెలిపారు. డీడీ నంబర్ ఆధారంగా ఎక్సైజ్ అధికారులు వెరిఫై చేసిన తదుపరి వారి రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందన్నారు. మంగళవారం నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రారంభించామని, 12వ తేదీ నాటికి ప్రైవేటు మద్యం షాపులు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని వివరించారు. రెండేళ్ల కాలపరిమితితో నూతన మద్యం విధానాన్ని ప్రభుత్వం ఖరారు చేయగా, అక్టోబరు 12 నుంచి 2026 సెప్టెంబరు 30 వరకూ ఈ విధానం అమలవుతుందన్నారు.

# నిర్వాసితుల పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి



కొత్తూరు, అక్టోబరు 02, (వార్త): గతంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఇచ్చిన అదనపు పరిహారంలో కొంతమంది నిర్వాసితులకు అధికారులు సకాలంలో వారి తాలూకా ఎకౌంట్లో ఆధార్ కార్డులను అప్లోడ్ చేయలేని కారణంగా వారి యొక్క బిల్లులు ప్రస్తుతం పెండింగ్ లో ఉన్నాయి అని కొత్తూరు మండల వైస్సార్సీపీ నాయకులు బుర్లే. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలియజేసారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను తక్షణమే విడుదల చేయవలసిందిగా ప్రభుత్వంను డిమాండ్ చేసారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో మండల కేంద్రం అయిన కొత్తూరు గ్రామంలో నిర్వహించిన సభలో నిర్వాసిత గ్రామ ప్రజలకు మరియు నిర్వాసిత గ్రామ రైతన్నలకు ప్రత్యేక ప్యాకేజీను ఇస్తామని హామీ ఇచ్చారు. అన్ని విధాలుగా నష్టపోయిన నిర్వాసిత కుటుంబాలకి ప్రత్యేక ప్యాకేజీని ప్రకటిస్తామని సీఎం ఇచ్చిన హామీను కేంద్ర మరియు జిల్లా మంత్రులు, జిల్లా కలెక్టర్, పాతపట్నం నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడి గోవింద్ రావు, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణలు అందరూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. 2017-18లో అప్పటి ప్రభుత్వం టైం ఇవ్వకుండా మానవత్వంతో కూడా ఆలోచించకుండా నిర్వాసిత గ్రామాలు అన్నింటిని వెంటనే ఖాళీ చేయించారు. అందువలన తిత్లీ తుఫాను వచ్చిన కారణంగా నిర్వాసిత కుటుంబాలు చాలా ఇబ్బందులు పడ్డారు అని అన్నారు. ఇందుచేతన ముఖ్యమంత్రి మరియు జిల్లా మంత్రులు ఈ విషయం పై వెంటనే స్పందించి నిర్వాసితులకు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. ఒకవేళ ప్రభుత్వం వారు స్పందించని యెడల నిర్వాసితులు తరఫున అందరితో కలిసి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకై పోరాటం చేస్తాం అని ఈ సందర్భంగా తెలియజేసారు.

# జాతిపిత ఆశయ సాధన దిశగా పయనిద్దాం

### బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ శరత్ కుమార్



మెళియాపుట్టి అక్టోబర్ 2 (వార్త): జాతిపిత మహాత్మా గాంధీ ఆశయసాధన దశగా ప్రతి ఒక్కరం పైనిద్దామని పాతపట్నం నియోజకవర్గ బిజెపి పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ సలాన శరత్ కుమార్ అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం నాడు మెలియపుట్టి మండలంలో గల కోసమాల, పెద్ద పద్మాపురం గ్రామలలో గాంధీ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టి దేశ భవిష్యత్తుకే అందరూ పాటు పడాలని కోరారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని సైతం చేపట్టారు. ఈ కార్యక్రమలలో ఆయనతోపాటు సర్పంచి ప్రతినిధి మాలతి శ్రీధర్, టీడీపీ సీనియర్ నాయకులు అంకడాల లోకనాథం, సోనాపురం సుబ్బారావు మాస్టారు, బొచ్చు ప్రసాద్, వేణుగోపాల్, సోనాపురం గంగాధర్, జనసేన నాయకులు జగదీష్, రాకేష్, బిజెపి నాయకులు వనజంగి రమేష్, రోజా, పాతపట్నం నియోజకవర్గ టీడీపీ విద్యార్థి విభాగం కార్యదర్శి హేమంత్ కుమార్, గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం, అక్టోబర్ 2, (వార్త): పాతపట్నం మండల కేంద్రములోని ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని శిష్టు మన్మధరావు ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని బుధవారం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీ జయంతి రోజున మహాత్ముని విగ్రహం ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. మహాత్ముని స్ఫూర్తితో అందరూ పనిచేయాలని కోరారు. గాంధీ విగ్రహాన్ని నిర్మించిన శిష్టు మన్మధరావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు పైల బాబ్జీ, పట్టణ అధ్యక్షుడు సైలాడ సతీష్, నాయకులు సీమ రామకృష్ణ, శ్రీరాం దుర్గాప్రసాద్, పలువురు ఉపాధ్యాయలు, స్థానికులు పాల్గొన్నారు.



## గాంధీజీకి ఘన నివాళి



సోంపేట, అక్టోబరు 2, (వార్త): మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సోంపేట మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సోంపేట మండల పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు, జెడ్పీటీసీ సభ్యులు తడక యశోద జోగారావు, వైస్ సర్పంచ్ మల్లా వెంకటరమణ, వార్డు మెంబర్స్ తోట ఢిల్లీ, కోల తిరుపతి, పొందర లోకనాథం, ఎంపీడీఓ బెందాళం వెంకటరమణ, ఎపివో ప్రమీల, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో గాంధీ జయంతి




నరసన్నపేట, అక్టోబరు 2 (వార్త): గాంధీ జయంతి సందర్భంగా నరసన్నపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి లైన్స్ క్లబ్ ప్రతినిధులు నివాళులర్పించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధంగా ఆయన స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు.

## మహనీయుల గురించి తెలుసుకోవాలి

పోలాకి, అక్టోబరు 2 (వార్త): పోలాకి మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం గాంధీజీ విగ్రహానికి ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో ఎందరికో గాంధీజీ ఆదర్శంగా నిలిచారన్నారు. ప్రతి ఒక్కరూ స్వతంత్ర సమరయోధులు గురించి తెలుసుకోవాలని కోరారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## బొరిగివలసలో గాంధీ జయంతి వేడుకలు



నరసన్నపేట, అక్టోబరు 2 (వార్త): నరసన్నపేట మండలంలోని బొరిగి వలస గ్రామంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలను సర్పంచ్ బగ్గు రమణయ్య ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పొందర, కూరాకుల బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ రాజాపు అప్పన్న పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



పాతపట్నం, అక్టోబర్ 2, (వార్త): పాతపట్నం వైకాపా కార్యాలయంలో బుధవారం పార్టీ శ్రేణులు గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సత్యం, ధర్మం, అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ అని కొనియాడారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, నాయకులు బి.నారాయణ మూర్తి, ఏనుగుతల సూర్యం, జానకమ్మ, తాతయ్య మాష్టారు, మురళి ఆప్టో, మోహన్, సుధా, రాము, వేణుమాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో గాంధీ జయంతి





నరసన్నపేట, అక్టోబరు 2 (వార్త): గాంధీ జయంతి సందర్భంగా నరసన్నపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహానికి లైన్స్ క్లబ్ ప్రతినిధులు నివాళులర్పించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు రమణ సాహూ మాట్లాడుతూ సత్యం, అహింస ఆయుధంగా ఆయన స్వాతంత్ర్యం తీసుకొచ్చారన్నారు.

## జాతిపితకు ఎమ్మెల్యే బగ్గు నివాళి




నరసన్నపేట, అక్టోబరు 02 (వార్త): గాంధీ జయంతి సందర్భంగా నరసన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్మా గాంధీ గొప్పతనం తెలియని వ్యక్తులు ఈ ప్రపంచంలో ఎవరూ ఉండరని, తరాలు మారిన గాంధీజీ సిద్ధాంతాలు...ఆయన చేసిన పోరాటాలు చిరస్థాయిగా ప్రజల హృదయాలు నిలిచి ఉంటాయని, ప్రపంచంలో నేటికీ కోట్లాది మంది గాంధీజీ చూపిన బాటలో నడుస్తున్నారని ఆయన సిద్ధాంతాలు ఎంత గొప్పవో చెప్పనవసలేదని అన్నారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపీడీవో, ఈవో, సర్పంచ్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, మాజీ వార్డు సభ్యులు, కూటమి నాయకులు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## గాంధీజీ కలలు గ్రామ స్వరాజ్యంతోనే సాధ్యం

మందస, అక్టోబరు 2 (వార్త): గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యంతోనే సాధ్యపడుతుందని పలువురు వక్తలు అన్నారు. మండలంలోని పలు చోట్ల గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో గల మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతావనికి స్వాతంత్ర్యం కల్పించిన జాతిపిత చిరస్మరణీయుడన్నారు. అక్టోబరు 2న జరిగే గ్రామసభలు యథావిధిగా కొనసాగాయి. కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.



# వంగరలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

వంగర, అక్టోబరు 2 (వార్త): జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వంగర మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయ ప్రాంగణంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా బుధవారం మహాత్మాగాంధీ విగ్రహానికి పూల దండలు వేసి సీనియర్ తెలుగుదేశం నాయకులు, మాజీ జడ్పిటిసి సభ్యులు మాజీ ఎంపిపీ బొత్స వాసుదేవరావు నాయుడు, రాజాం నియోజక వర్గ టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మజ్జి గణపతిలు తదితరులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1947లో బ్రిటీష్ వారి నుండి భారతదేశానికి స్వాతంత్ర్యానికి దారితీసిన స్వాతంత్ర్య పోరాటంలో ఆయన నాయకత్వం వహించినందున జాతిపితగా పరిగణించబడుతున్న గాంధీజీగా పేర్కొన్నారు. కృషి చేసిన మహోన్నత వ్యక్తి మోహన్ దాస్ కరంచంద్ గాంధీగా వర్ణించారు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలుగా వెల్ల డించారు. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలుగా పేర్కొంటూ కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికి వాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటాడుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జనహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు కాంబోతుల రమణ మాస్టారు, బెవర సాయిరాం నాయుడు, బొత్స విశ్వేశ్వరరావు, ప్రతినిధులు, బలగ పోలినాయుడు, బెవర పోలినాయుడు, యువత తదితరులు ఉన్నారు.



# రూరల్‌లో ప్రయివేట్ మద్యం షాపులు

## నాటు అదుపునకు తగ్గించిన బ్రాంది ధరలు

## అటు ఆదాయం.. ఇటు నాటు అదుపు..

పలాస, అక్టోబర్ 2 (వార్త): కూటమి సర్కార్ ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు నాణ్యమైన మద్యము ఇచ్చి.ధరలు తగ్గించడము తో మద్యము ప్రియులు ఆనందం వ్యక్తము చేస్తున్నారు. ముఖ్యంగా గత ప్రభుత్వం నాసిరకము మద్య సరఫరా చేసి అధిక ధరలకు అమ్మ కాలు చేసి తమను ఆర్థిక ఇబ్బందలకు గురి చేసారని బాధితులు ఆవేదన వ్యక్తము చేసారు. అయితే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మద్య ధరలు తగ్గిస్టామని అధికారులు ఇది వరకే ప్రకటనలు చేసారు. అంతే కాకుండా నాటు సారా అమ్మకాలు అరికట్టెందుకు వీలుగా మద్యము కొత్త పాలసీ అనుసరించి గ్రామీణ ప్రాంతా ల్లో ప్రయివేట్ మద్య షాపులకు టెండర్లు ను ఎక్సైజ్ శాఖ ఆహ్వానించింది. పలాస మున్సిపాలిటీ తో పాటు వజ్రపు కోత్తూరు మండలం అలాగే పలాస గ్రామీణ ప్రాంతా ల్లో కూడా ప్రయివేట్ మద్య షాపులు ఏర్పాటు కు రంగం సిద్ధం చేసారు.





వందకు మూడు నాటు పొట్లాలు..

అదే వందకు కొత్త క్వాటర్ బాటిల్?..

కొత్త ప్రభుత్వం ఆలోచన ప్రకారం ఒక దెబ్బకు రెండు పిట్టలు అన్నట్టుగా అటు నాటు సారా అమ్మకాలు అరికట్టడము తో పాటు నాణ్యమైన మధ్య తక్కువ ధరకే అందించేందుకు వీలుగా సన్నాహాలు సర్కార్ చేస్తున్నారు.అందుకే ఎన్నడూ లేని విదంగా ఇప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రయివేట్ మధ్య దుకాణాలు ఏర్పాటు కు రంగము సిద్ధం చేసారు.ఏది ఏమైనా నాటు సారా అరికట్టడము తో పాటు మధ్య ప్రియులకు మేలు చేసేందుకు తగిన సర్కార్ తీసుకున్న నిర్ణయం పై పలువురు రెండు అభిప్రాయాలు వ్యక్తము చేస్తున్నారు.. అంతే కాకుండా బెల్ట్ షాపులు లేకుండా ఉండేందుకు వీలుగా గ్రామాల్లో ప్రైవేట్ మధ్య ము దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఎక్సైజ్ శాఖ నిబంధనం ఎంత వరకు అమలు చేస్తారో వేచి చూడాలిసి ఉంది..



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక





## మహనీయులు.. స్ఫూర్తి ప్రదాతలు




**హిరమండలం, అక్టోబరు 2 (వార్త)** జాతిపిత మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి వంటి మహనీయులు ప్రస్తుత సమాజానికి స్ఫూర్తిదాతలని, వారిని అనుసరించాల్సిన ఆవశ్యకత ఉందని జెడ్పీటీసి పొగిరి బుచ్చిబాబు అన్నారు. గాంధీ, లాల్‌బహుదూర్ శాస్త్రి జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. అలాగే బీజేపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు బోయన ధర్మారావు పూలమాలలేసి నివాళ్లర్పించారు. చిన్నకోరాడ ఎంపీపీ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు కరణం నాగరాజు జాతిపిత విగ్రహానికి పూలమాలలు వేశారు.


# మహాత్ముల అడుగుజాడల్లో నడవాలి

*** స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి * ఖాదీ దుస్తులు కొనుగోలు చేసి చేనేతను ప్రోత్సహించండి * బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీవిశ్వనాథరాజు * నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం * బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు * ఒప్పంగిలో బాపూజీ విగ్రహానికి నివాళి * అంపోలులో చేనేత దుస్తులు కొనుగోలు**

**శ్రీకాకుళం, అక్టోబరు 2(వార్త):** మహాత్మాగాంధీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని బీజేపీ ఏపీ ప్రధాన కార్యదర్శి, స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా డైరెక్టరు సాగి కాశీవిశ్వనాథరాజు పిలుపునిచ్చారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని శ్రీకాకుళం నియోజకవర్గంలోని ఒప్పంగి గ్రామంలోని గాంధీనగర్ కాలనీలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు అధ్యక్షతన స్వచ్ఛతా హీ సేవా ముగింపు కార్యక్రమంలో కాశీవిశ్వనాథరాజు పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని గతనెల ప్రారంభమైన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం గాంధీ జయంతి వరకూ కొనసాగిందన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. మహాత్ముడు ఆశించిన విధంగా గ్రామాలు అభివృద్ధి చెందాలని కోరారు. ఖాదీ వస్త్రాలను ప్రతి ఒక్కరూ కొనుగోలు చేయడం ద్వారా చేనేత పరిశ్రమకు, నేతన్నలకు అండగా ఉండాలన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత పరిశ్రమను ఆదుకునేందుకు అనేక సంక్షేమ పథకాలు, రాయితీలు ఇస్తుందని చెప్పారు. బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిత్యం కొనసాగితే గ్రామాలు చెత్తరహితంగా మారుతాయన్నారు. బాపూజీ కలలు



కన్న స్వచ్ఛ భారత్ సాధనకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని కోరారు. నేతన్నలకు అండగా కూటమి ప్రభుత్వం ముందుకుసాగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి పూడి తిరుపతిరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అట్టాడ రవిబాబ్జీ, జాతీయ కౌన్సిల్ సభ్యుడు చల్లా వేంకటేశ్వరరావు, సేవా పక్వాడ శ్రీకాకుళం అసెంబ్లీ ఇంచార్జ్ గుజ్జల రాజువెంకట్, ఒప్పంగిలో గాంధీ జయంతి ప్రోగ్రాం నిర్వాహకుడు చిట్టి తౌడు, ముఖ్య నేతలు, సిరిపురం తేజేశ్వరరావు, పైడి రాజారావు, పేడాడ సూర్యకుమారి, బైపల్లి రాజేశ్వరి, గురుగుబెల్లి రాజు, బి.లక్ష్మీనారాయణ, బైరి అప్పారావు, ఆరంగి తిరుపతిరావు, మూకళ్ళ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.









## గాంధీజీకి ఘన నివాళి

**మెళియాపుట్టి, అక్టోబరు 2 (వార్త):** మర్రిపాడు సి సచివాల యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. జనసేన పార్టీ మెళియాపుట్టి మండల నాయకులు దుక్క బాల రాజు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం తెచ్చిన నాయకుల్లో మహాత్మాగాంధీ ఒకరన్నారు. అహింస అనే ఆయుధంతో గాంధీజీ పోరాటం చేశారని తెలిపారు. కార్యక్రమంలో మర్రిపాడు సి వైస్ చైర్మన్ పాగాటీ శంకర్రావు, దీనబందు పురం సర్పంచ్ ప్రతినిధి సవర వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సవర శంకరరావు , డిజిటల్ అసిస్టెంట్ డేవిడ్, ఏనం జగదీశ్వరి, అగ్రికల్చర్ అసిస్టెంట్ త్రినాధరావు, వెటర్నరీ అసిస్టెంట్ రమేష్ మజ్జి వెంకట్రావు, కోట సంజీవరావు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో గాంధీ జయంతి వేడుకలు



**శ్రీకాకుళం టౌన్,అక్టోబరు 2 (వార్త):** గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో వున్న జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ స్వప్న దినకర్ పుండ్కర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఫర్మన్ అహ్మద్, కలెక్టర్ ఆఫీస్ ఏవో సూరి నారాయణ, సెక్షన్ సూపర్డెంట్లు ప్రకాష్, సరోజినీ, రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, రామ్మూర్తి, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## సరుబుజ్జిలిలో గాంధీ జయంతి వేడుకలు



**శ్రీకాకుళం, అక్టోబరు 2 (వార్త):** సరుబుజ్జిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా విభాగం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరిగాయి. అహింస అనే మార్గం ద్వారా స్వతంత్ర భారతదేశాన్ని భావి పౌరులకు అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అని ప్రిన్సిపాల్ ఎం.నాగేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ సాహు విద్యార్థులు నుద్దేశించి మాట్లాడారు. అహింసను మించిన ఆయుధం లేదని గాంధీజీ నమ్మి.. దాన్ని ఆచరణలో చూపించి దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చి జాతిపిత అయ్యారని కొనియాడారు. స్వాతంత్ర్య సాధన కోసం గాంధీజీ చేసిన సేవలు విద్యార్థులతోపాటు ప్రతిఒక్కరూ తెలుసుకోవాలన్నారు. అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసరావు, లైబ్రేరియన్ ఆకెళ్ళ రామారావు, గొండు శ్రీనివాసరావు, వినోద్ రాజు, విజయ, సంగీత, విజయ్, గౌతమి విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఐటీలో గాంధీజీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

**ఎచ్చెర్ల, అక్టోబరు 2 (వార్త):**శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. డైరెక్టర్ ప్రొఫెసర్ కె.వి.జి.డి బాలాజీ మాట్లాడుతూ గాంధీ, శాస్త్రి గార్ల సేవలు ప్రశంసనీయమైనవని కొనియాడారు. కార్యక్రమంలో డీన్ కె మోహన్ కృష్ణ చౌదరి, వెల్ఫేర్ డీన్ గేదెల రవి జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ డా. పెద్దింటి ముకుందరావు, ప్రోగ్రాం ఆఫీసర్లు డా.వి.సింహాచలం, డా.బి. శ్రీధర్, డా.ఆర్.శ్రీనివాసరావు, అధ్యాపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413